COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:**

**విజయవాడ,**
**తేది : 27 ఆగష్టు, 2019.**

**రాజధానిపై రాద్ధాంతం తగదు**

రాజధానిపై ప్రజల్లో వివాదం సృష్టించి భూములిచ్చిన రైతులతోపాటు ఇతరులలో భయాందోళనలు సృష్టించడం సరైంది కాదు. మంత్రులు బాధ్యతారహితంగా ప్రకటనలు చేయడంతో ఇది ప్రారంభమైంది. ముఖ్యమంత్రి స్పందించి దీనికి తెరదించాలని కోరుతున్నాము.

రాష్ట్రంలో కరువు, వరదలు, ఉద్యోగుల తొలగింపు, ఇసుక వెతలు వంటి సమస్యలతో జనం సతమతమవుతున్నారు. కొత్త ప్రభుత్వం వాటిని పరిష్కరిస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నారు. వాటి గురించి ప్రస్తావించకుండా కొందరు మంత్రులు రాజధాని సమస్యను ముందుకు తేవడం బాధ్యతారాహిత్యం. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే వైఖరిని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. తెలుగుదేశం ప్రభుత్వం దారిలోనే మొత్తం రాజధాని చుట్టూ తిప్పడాన్ని సిపిఐ(ఎం) ఆమోదించడం లేదు.

పరిపాలనా కేంద్రంగా రాజధాని ఉన్నా వికేంద్రీకరణ ద్వారా వివిధ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వ విధానం ఉండాలి. దీనికి భిన్నంగా ఎవరు వ్యవహరించినా దానికి ప్రజామోదం ఉండదని హెచ్చరిస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం వివాదాలకు తెరదించి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి